రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పెంచాలి: కౌన్సిలర్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 24, ప్రభాత వార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటిసం రక్షించాలని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి పెంచడం ద్వారా మనవాళిమనుగడ సాధ్యమౌ తుందని అన్నారు. కాలనీలో వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి పెంచుతామని అన్నారు. కౌన్సిలర్ హరిప్రసాద్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో మొక్కలు నాటుతున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

## నాటుసారా అమ్ముతున్న ఇద్దరు మహిళలు అరెస్టు

**కడ్తాల్, జూలై 24 ప్రభాతవార్త :** ఆమనగల్లు సిఐ బద్యానాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది బుధవారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయం వేడుకలో షాపులో సోదాలు చేయగా నాటుసారా అమ్ముతున్న ఇద్దరు మహిళలను రామావత్ సోనా, ఇస్లావత్ దోలీని అదుపులోకి తీసు కున్నారు. నాటుసారాను స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి కడ్తాల్ తహసిల్దార్ ముంతా జ్‌బేగం ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ బద్య చౌహాన్ పేర్కొన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు అరుణ్‌కుమార్, కృష్ణప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలను పట్టుకున్న పోలీసులు

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జులై 24 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులకు సూచించారు. వన మహోత్సవం, మహిళా శక్తి వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాదులపై జిల్లా కలెక్టర్ శశాంక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, స్పెషల్ అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వన మహోత్సవంలో, వర్షాకాంలోనే మొక్కలు నాటే విదంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామంలో రోజువారి నిర్వహించే పనులను విధిగా నిర్వహించాలని, త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యంపై ప్రతిరోజు నివేధికను పంపించాలని డిపివోకు సూచించారు. అంతే కాకుండా అధికారులు గ్రామాల వారీగా సందర్శించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్ పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే అయిల్ బాల్స్ వేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారిగా నివేధికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియచేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టే నిలువ నీటినంతటిని బయటకు పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాట్లు చేయాలని, మైక్రో ఎంటర్ ప్రైజెస్ మీ సేవా కేంద్రాలు స్టిచింగ్, మహిళా శక్తి క్యాంటీన్ జిల్లా, మండల, గ్రామాల వారీగా మహిళా సమైక్య సంఘాల గ్రూప్‌లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని అన్నారు. బస్టాండ సమీపంలో, జనాలు ఎక్కువగా రద్దీ ఉన్నచోట గుర్తించి క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జడ్పి సీఈవో కృష్ణారెడ్డి, డీపీవో సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అటవీ అధికారి సుధాకర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక





కలెక్టరేట్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## యువత మత్తు పదార్థాలకు అలవాటుపడొద్దు : ఆదిభట్ల పోలీసులు

**ఆదిభట్ల జూలై24, ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలకు మత్తుకు అలవాటయితే జీవితం ముగిసినట్లేనని ఆదిభట్ల పోలీసులు అన్నారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంగరక లాన్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆదిభట్ల పోలీసులు అధికారులు మాట్లాడుతూ...యువత ఈ వయస్సులో ఎంతో జాగ్రత్తగా ఉండాలని ఇప్పుడు చేసే చిన్న చిన్న తప్పలే జీవిత భవిష్యత్తుపై ప్రభావం చూపుతోందని అన్నారు. మత్తుకు అలవాటయితే జీవితం ముగిసినట్లేనని తల్లిదండ్రులకు సమాజంలో చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని కోరారు. యాంటీ డ్రగ్స్ అవగాహనతో పాటు సైబర్ నేరాల పట్ల కూడా అవగాహన కల్పించారు. గుర్తు తెలియని లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవసరం లేని లోన్ యాప్ జోలికి వెళ్లకూడదని లోన్ యాప్‌లలో అవసరం లేని లోన్ తీసుకొని ప్రాణాలు వదులుతున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయని వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల పోలీస్ సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఒ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ అపర్ణ

**షాబాద్, జూలై 24, ప్రభాతవార్త :** గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాబాద్ మండల ఎంపీడీవో అపర్ణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ అన్వర్, ఏఈలు నరేందర్, దివ్యలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇనుప విద్యుత్ స్థంబాలు, తడిగా ఉన్న విద్యుత్ స్థంబాలను తాకరాదన్నారు. ప్రమాదవశాత్తు పశువులకు విద్యుత్ షాక్‌కు గురైతే వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాలు పండే సమయంలో ప్రజలు ఇంటి నుండి బయటకు రాకూడదన్నారు. వర్షాలతో చెరువు, కుంటలు నిండి ఉంటే వాటి వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గోరు వెచ్చటి నీటిని తాగాలని, జలుబు, జ్వరం ఉంటే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో హన్మంత్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం

**ఘట్‌కేసర్, జూలై 24, ప్రభాతవార్త:** తల్లితో పాటు ఇద్దరు అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ రాంనగర్‌కు చెందిన కొనేటి మహేశ్ భార్య మౌనిక (32) వనస్థలిపురంలో లేడీస్ కార్నర్‌లో పనిచేస్తుండేది. ఆమెకు కుమారుడు సాయిసాత్విక్ (14), కుమార్తె వేదశ్రీ (12)లు ఉన్నారు. ఈనెల 21న మధ్యాహ్నం 1:30 గంటలకు మౌనిక తన పిల్లలను చూడటానికి ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని హాస్టల్‌కు వెళ్లింది. ఇద్దరు పిల్లలను హాస్టల్ నుంచి ఇంటికి తీసుకువచ్చింది. ఈక్రమంలో బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లి దేవరాసి సుజాత ఫోన్ చేయగా స్విచ్ఛ్ ఆఫ్ రావడంతో అంతటా వెతికినా తల్లి, పిల్లల ఆచూకి లభించలేదు. ఈనెల 21న రాత్రి 10 గంటలకు మౌనిక తన తల్లికి మేము క్షేమంగానే ఉన్నామని తమ కోసం వెతకవద్దని వాయిస్ మేసేజ్ పంపించింది. ఈమేరకు మౌనిక తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ సైదులు తెలిపారు. మిస్సింగ్ మహిళ మౌనిక 5.1 అడుగుల ఎత్తు ఉంటుందని, గులాబి రంగు డ్రెస్ ధరించి ఉందని, తెలుగు, హిందీ మాట్లాడుతుందని తెలిపారు.

## పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పన



రైతువేదిక ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**బొంరాస్‌పేట్, జూలై 24ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని బొంరాస్‌పేట్, తుంకిమెట్ల, నాందార్‌పూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీరు వంటి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే విద్యుత్, ఫర్నిచర్‌కి సంభందించిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు బొంరాస్‌పేట్ మండలంలోని రైతువేదిక ఆవరణలో వన మహోత్సవంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి చెట్లను నాటారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్‌కుమార్, డిఐఓబు చ్చిబాబు, డాక్టర్ రవీంద్రయాదవ్, డాక్టర్ శివరాజ్, డాక్టర్ హేమంత్‌లు పాల్గొన్నారు.

# రత్నాలయంలో చోరీ

### క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్‌తో ఆరా సందర్శించిన ఎసిపి ఐదు టీమ్‌ల ఏర్పాటు

**శామీర్‌పేట, జూలై 24, ప్రభాతవార్త**

అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న రత్నాలయం (శ్రీవేంకటేశ్వరస్వామి) ఆలయంలో చోరీ జరిగింది. నిత్యం పూజలు అందుకుంటున్న కలియుగ ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం (రత్నాలయంలో)కు భారీ సంఖ్యలో భక్తులు రావటం జరుగుతుందని. ఉత్సవాలు జరిగిన సమయంలో వేలాదిగ భక్తులు రత్నాలయంకు రావటం జరుగుతుంది. ఈ రత్నాలయం కొన్నేళ్ల కిందట నిర్మాణం జరిగి నాటి నుంచి నిత్యపూజలు అందుకుంటున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏనాడు చోరీ జరిగినట్లు తెలియదని, తొలి సారిగ ఈ ఆలయంలో చోరీ జరిగిందని పలువురు పేర్కొనటం జరిగింది. గర్భగుడిలో శ్రీస్వామి వారి వెండి, బంగారు కొన్ని ఆభరణాలు, పంచలోహ ఉత్సవ విగ్రహాలు చోరీ జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 6గంటలకు శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న రత్నాలయంలో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. రోజు వారీగ పూజలు చేయటానికి అర్చకులు ఆలయం వద్దకు వెళ్లగా చోరీ జరిగినట్లు గుర్తించారు. అయితే వెంటనే పోలీసులకు (100డయల్) ద్వారా సమాచారం అందటంతో శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. ఈ విషయం తెలుసుకున్న పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు రత్నాలయంను సందర్శించారు. వెంటనే రత్నాలయంకు క్లూస్‌టీమ్‌ను, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి దొంగల ఆచూకి కోసం పరిశీలించారు. ఎసిపి రాములు వెంట శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, పేట్‌బషీరాబాద్ డిఐ నర్సింహ్మరాజులు, ఎఐలు, సిబ్బంది ఉండి దొంగలను పట్టుకోవటానికి రంగంలోకి దిగారు. అయితే దొంగల ఆచూకి కోసం సిసి పుటేజీలు పరిశీలించగ ఇద్దరు దొంగలు రత్నాలయంలోని వెనక డోర్ గ్రిల్స్ నుంచి లోపలికి చొరబడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ కథనం ప్రకారం బుధవారం ఉదయం 6గంటల సమయంలో 100డయల్ ద్వారా రత్నాలయంలో చోరీ జరిగినట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిపారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో చోరీ జరిగి ఉండవచ్చని భావిస్తున్నామన్నారు. వెంటనే రత్నాలయంను సందర్శించగ రత్నాలయం వెనక డోర్ నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి గర్భగుడిలోకి ఇద్దరు దొంగలు చొరబడినట్లు సిసి పుటేజీల ద్వారా తెలుస్తుందన్నారు. అయితే శ్రీస్వామి వారి వెండి, బంగారు కొన్ని ఆభరణాలు, పంచలోహ ఉత్సవ విగ్రహాలు (చిన్నవి) చోరీ జరిగినట్లు తెలిపారు. వెంటనే దొంగలను పట్టుకోవటానికి క్లూసీటీమ్, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి పరిశీలించటం జరిగిందన్నారు. అయితే సిసి పుటేజీలను చూడగ ఇద్దరు దొంగలు ముఖాలకు మాస్కులు ధరించి వచ్చారని గుర్తు పట్టకుండ ఉన్నారని అన్నారు. దొంగలను పట్టుకోవటానికి 5పోలీస్ బృందాలను రంగంలోకి దింపినట్లు సిఐ శ్రీనాథ్ తెలిపారు. ఆలయ వ్యవస్థాపకులు, రత్నాలయం ట్రస్ట్ ఛైర్మన్ వెంకటేశం ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు.



రత్నాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పరిశీలించిన ఎసిపి రాములు, సిఐ శ్రీనాథ్



డాగ్‌స్క్వాడ్‌తో విచారణకు రంగంలోకి దిగిన పోలీసుల దృశ్యం





తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్‌కు సన్మానం

**కడ్తాల్, జులై 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం బహూకరించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు దశరథ్‌నాయక్. వారితో మాట్లాడుతూ రాష్ట్రంలోని తండాల అభివృద్ధికి పాటుపడాలని అదేవిధంగా గిరిజన ఆర్థిక వ్యవస్థ గురించి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాంపాల్‌నాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన తండాలకు అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేయాలని తండాలో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి గిరిజనులకు చేదోడు వాదోడుగా ఉండాలని గిరిజన హక్కుల గురించి నిరంతరం పోరాటం కొనసాగించాలని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మండల మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. రాష్ట్ర ఎస్టీ కార్పోరేషన్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు, గిరిజన యువకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన



కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఆలయ పూజారి, గ్రామస్తులు

**కొడంగల్, జూలై 24ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పాతకొడంగల్ గ్రామంలో నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల కోర్కెలు తీరుస్తు కొంగు బంగారంగా వెలుగొందుతూ గ్రామస్తుల ఇలవేల్పు గ్రామదేవత నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టానకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్‌లు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి శాలువాతో సన్మానించారు. ఆలయ పూజారి సంగప్ప అద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహంచగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

### అనారోగ్యం, ఆర్థిక సమస్యలే కారణం

**ఘట్‌కేసర్, జూలై 24, ప్రభాతవార్త:** అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ పట్టణంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉండే ఎన్నబోయిన మధు ముదిరాజ్ (32) నాచారంలోని జీవికె కంపెనీలో పనిచేస్తుండేవాడు. అనారోగ్యంతో బాధపడుతున్న మధు ఆసుపత్రికి వెళ్లి అవసరమైన పరీక్షలు చేయించుకున్నాడు. మధుమేహం, కొలెస్ట్రాల్, కాల్షియం లోపం ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తెలియడంతో పని వెళ్లడం లేదు. అనారోగ్యంతో ఉద్యోగం మానేయగా కుటంబ పోషణ భారమై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈక్రమంలో బుధవారం ఉదయం మధు భార్య జానకి పనిమీద పక్కింటికి వెళ్లి రాగా ఇంట్లో మధు కనిపించకపోగా ఫోన్ చేయగా స్విచ్ఛ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు, బంధువులు అంతటా వెతికారు. మధు చెప్పులు ఇంటికి సమీపంలో ఉన్న వెల్డింగ్ దుకాణం వెనుక ఉన్న చేతబావి వద్ద కనిపించడంతో అతని సోదరులు, కుమారుడు శివలు శవాన్ని బయటకు తీశారు. ఈమేరకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించి శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య జానకీ, కుమారులు గోపిచంద్ (6), నందు (4), కుమార్తె మధుప్రియ (18 నెలలు) ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య, పిల్లలలో విషాదం నెలకొంది. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది తన భర్త మధు ఆత్మహత్య చేసుకున్నాడని భార్య జానకీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ సైదులు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 24, ప్రభాతవార్త**

వర్షాకాలం సీజనల్ , వెక్టార్ ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగ ఉండాలని, ప్రజలు రోగాల బారిన పడకుండ తగు చర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ ఆరోగ్యశాఖ నుంచి వెలువడిన కార్యక్రమాలను నిర్వహించాలని, మార్గదర్శకాలను ఖచ్చితంగ వైద్యులు, సిబ్బంది పాటించాలన్నారు. వర్షాకాలం వల్ల సీజనల్ వ్యాధులు సంభవించే పరిస్థితితులు ఉన్నందున వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగ ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆరోగ్యసేవలు అందించాలన్నారు. డివిజన్ పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్యులకు, సిబ్బందికి ఆయన సూచించారు. సాధారణంగ బ్రెయిన్ ఫీవర్ అని పిలవబడే జపనీస్ ఎన్సెఫాలిటిస్ (జెఇ) సోకిన దోమకాటు ద్వారా వ్యాపిస్తుందని ఆయన అన్నారు. జెఇ సాధారణ లక్షణాలు తలనొప్పి, జ్వరం, గందరగోళం, మతిమరుపు ఉంటుందన్నారు. ఈ వ్యాధి ప్రాథమికంగ పిల్లలను ప్రభావితం చేస్తుందని నివారణకు టీకాలు అవసరం అని ఆయన అన్నారు. 1నుంచి 15సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లో జెఇ వ్యాక్సిన్స్‌ను అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డివిజన్ అధికారి డాక్టర్ శోభ, పలువురు అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథస్వామి

## వికలాంగులను అవమానించిన ఐఏఎస్‌పై చర్యలు తీసుకోవాలి



సిఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

**తాండూరు, జూలై 24, ప్రభాతవార్త :** వికలాంగులను అవమానించిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌పిఆర్‌డి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధశరథ్ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా కమిటీ ఆద్వర్యంలో బుదవారం వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌లను రద్దు చేయాలంటూ అవమానకరంగా మాట్లాడిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలంటూ తాండూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు దశరథ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌లు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం సర్వీసుల్లో రిజర్వేషన్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనమని మండిపడ్డారు. వికలాంగుల మనోబావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన ఐఏఎస్ అధికారి బేషరతుగా క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, ఎం.గణేష్, ఎండి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు బీమాపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ సంజీవ్‌రాథోడ్

## బీమాను సద్వినియోగం చేసుకోవాలి : ఏఈఓ

**ధారూర్, జూలై 24 ప్రభాతవార్త** కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొంది 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంజీవ్‌రాథోడ్ సూచించారు. బుధవారం ధారూర్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో రైతుబీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు పట్టాపాస్ బుక్కు ఆధార్‌కార్డు జిరాక్స్ నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ రైతుబీమా దరఖాస్తు ఫారం దరఖాస్తులను రైతులు ఆగసుట 5వ తేదీలోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంతకుముందు నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని ప్రమాదశాత్తు నామిని చనిపోయినా కొత్త నమిని మార్పులు కూడా చేసుకోవాలని కోరారు. ఈ అవశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మొక్కలు నాటండి.. ప్రాణవాయువు పంచండి



మొక్కలు నాటుతున్న ఆర్డీవో శ్రీనివాస్ తదితరులు

**నవాబుపేట, జూలై 24 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రాణవాయువును పంచాలని వికారాబాద్ ఆర్డీవో శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వనమహోత్సంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతై సకల జీవరాసులకు ప్రాణవాయువును అందించడమే కాకుండా ఫలాలను నీడను అందించే మొక్కలను పెంచి పోషించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనురాధ కళాశాల ప్రిన్సిపాల్ శోభరాణి ఎంపివో అజయ్ కుమార్ ఏపివో లక్ష్మీదేవి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా మాణిక్‌రెడ్డి



**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త** బుధవారం మీరు జిల్లా కమిటీని ఆహ్వానించి అభిమానించి ఆదరించిన విధానం మాకు చాలా సంతోషాన్ని కలిగించింది. అలాగే కలిసి కట్టుగా ఉంటూ ఫోటోగ్రఫీ రంగానికి మరింత సేవ చేయాలని మనసారా కోరుకుంటూ మరొక్కసారి మొయినాబాద్ మండల ఫోటో గ్రాఫర్ల సంక్షేమ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు మాణిక్ రెడ్డికి ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్‌కు ప్రధాన కార్యదర్శి సుధాకర్‌కు కోశాధికారి నరసింహకు కుటుంబ భరోసా ఇన్‌చార్జి నరేష్‌కు సలహాదారులుగా నియమితులైన రఘుకి యాదగిరికి శశిధర్‌కు రమేష్ చారికి అభినందనలు తెలిజేస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా నియమితులైన శివకు సిద్ధుకు రామకృష్ణరెడ్డికి సందీప్‌కు ప్రదీప్‌కు జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాము. అలాగే మరి ముఖ్యంగా ఈ కార్యక్రమం బాధ్యతలను నడిపించిన విష్ణుకు, మధుసాగర్‌కు శ్రవణ్‌కు మిగతా మిత్రులందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## చిలుకూరు పేరెంట్స్ కమిటీ కార్యవర్గం ఎన్నిక



**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త** మొయినాబాద్ మండల పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర బాలికల కళాశాల పాఠశాలలో చిలుకూరు పేరెంట్ కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా బేగరి రాజు ఉపాధ్యక్షుడిగా పొడిదల శ్రీనివాస్ జోగు శ్యామలయ్య సహాయ కార్యదర్శి సుమా వేణి కోశాధికారి సండే మహేష్ కార్యదర్శులుగా కృష్ణారావు, జింద్రాల సాయన్న ఉషన్నగారి సుజాత కార్యవర్గ సభ్యులు పమేనా నరసింహులు వెంకటస్వామి పానగారి యాదగిరి సంజీవ జంగయ్య హుజూర్ శ్రీకాంత్ న్క మాణిక్యం దశరథ్ జయ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు వైస్ ప్రిన్సిపాల్ శౌరిరాజు పండరి పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా బేగరి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో వరుసగా మూడోసారి అధ్యక్షులుగా నియమించినటువంటి కమిటీ సభ్యులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కేశంపేట, జూలై 24 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ బస్సు షెల్టర్‌లో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు కేశంపేట ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మృతుని వయస్సు దాదాపుగా 50 సంవత్సరాలు ఉంటుందని గత కొంతకాలంగా రోడ్డు పక్కల తిరుగుతూ ఉండేవాడని చట్టుపక్కల రైతులు తెలిపారు. గత వారం రోజుల నుంచి వర్షాలు కురవడంతో తినడానికి తిండిలేక మృతి చెంది ఉంటాడని స్థానికులు తెలిపారు. చుట్టుపక్కల రైతు లు తెలిపిన వివరాల మేరకు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## కరెంట్ షాక్‌తో పాడిఆవు మృతి



**తలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త** గట్టుఇప్పలపల్లి గ్రామంలో బుధవారం పాడిరైతు గుద్దటి బాలయ్య ఆవు వర్షానికి ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడం వల్ల చనిపోవడం జరిగింది. ఆవు విలువ సుమారు 1,20000 రూపాయలు ఉంటుందని కావున ప్రభుత్వం పాడి రైతు అయినటువంటి బాలయ్యను ఆదుకోవాల్సిందిగా మనవి.

### బ్రహ్మపుత్ర వ్యాలీ ఫిల్మ్ ఫెస్టివల్‌కు రంగం సిద్ధం

ఈశాన్య భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధచిత్రోత్సవం బ్రహ్మపుత్రవాలీ ఫిల్మ్ ఫెస్టివల్ తిరిగివచ్చింది. తొమ్మి దవసారి నిర్వహించబడుతుంది. ఎంతో ఆసక్తిగా ఎదు రుచూస్తున్న బ్రహ్మపుత్ర వ్యాలీ ఫిల్మ్ ఫెస్టివల్ కౌంట్ డౌన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా పోటీ పోటీయేతర విభా గాల్లో ఎంట్రీలను ఆహ్వానిస్తుంది. చిత్రనిర్మాతలు తమ ఎంట్రీలను గడువు సెప్టెంబర్ 30, మునుపటి ఎడిషన్ల మాదిరిగాను 9వ బీవిఎఫ్ఎఫ్ గౌహతిలో జరుగుతుంది.

# తెలంగాణపై కేంద్రం వివక్ష : టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, జూలై25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షలాంటిదేనని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తన సంకీర్ణ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ఎన్డీఏ పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఇతర రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆయన విమర్శించారు. బుధవారం టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై ఘాటుగా విమర్శలు చేశారు. దశాబ్దాల తరబడిగా వివక్షతో వెనుకబడిపోయిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు ఎంతో అవసరమని ఆయన వివరించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత అనేక సవాళ్ళను ఎదుర్కుంటున్న ప్రస్తుత తరుణంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్థవంతంగా గాడిలో పెడుతున్న సమయంలో అండగా నిలబడవలసిన కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్యగా ఆయన అభివర్ణించారు. బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడ తెలంగాణ నినాదం వినిపించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రత్యేక గ్రాంటు, పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల, పారిశ్రామిక కారిడార్, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీకి నిధులు, ఐఐఎం వంటి వాటిపై బడ్జెట్‌లో ప్రస్తావన రాకపోవడం తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వివక్షకు నిదర్శనమని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్రానికి అధిక మొత్తంలో పన్నులు వెళుతున్నా ఎన్డీఏ నిధులు కేటాయింపులో మాత్రం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని విమర్శించారు. నాటి యూపీఏ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేదని, కానీ ఎన్డీఏ కూటమీ అధికారంలోకి రాగానే రాజకీయ కుట్రలకు తెరతీసి రాష్ట్రాల అభివృద్ధికి అడ్డుపడుతుందని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఘాటుగా విమర్శించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు తోడ్పడుతాయి



ఇంటింటికి మొక్కలను పంచుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై24, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు తోడ్పడుతాయని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. వన మహోత్సవంలో భాగంగా పార్కు స్థలాల్లో, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్

**కీసర, జులై24, ప్రభాతవార్త:** గ్రంథాలయములను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ అన్నారు. బుదవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో కావలసిన పుస్తకాలను ఎప్పటికప్పుడు పంపించేటట్టు కృషి చేస్తామని, ఎల్లప్పుడూ కూడా గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, సీనియర్ సిటిజన్లు ప్రతి ఒక్కరూ కూడా గ్రంథాలయమును ఉపయోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ కుమార్, కౌన్సి లర్లు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, పంగ హరిబాబు, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, కౌకుట్ల అనంతరెడ్డి, నాయకులు మోకు జగన్ మోహన్‌రెడ్డి, గూడూరు ఆంజనేయులు, కొమురెల్లి సుధాకర్‌రెడ్డి, కౌకుట్ల క్రిష్ణారెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు షఫీ, అశోక్‌గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ అనిత సుధాకర్‌రెడ్డి

**కీసర, జులై24, ప్రభాతవార్త:** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలాంటిదని నాగారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి అన్నారు. బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఎస్వీనగర్ కాలనీలో నివాసం ఉండే అన్నం బిక్షపతికి సీఎం రిలీఫ్ ఫండ్ 54 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా ఆర్థికంగా బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్

**కీసర, జులై24, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని అన్ని కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలోని తన వార్డును నంబర్‌వన్ స్థానంలో ఉంచుతాన న్నారు. వార్డులోని అన్ని కాలనీలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు. వార్డు అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.

## నిర్మల్‌లో భారీ స్థాయిలో దాడులు

### నకిలీ పియాజియో విడిభాగాలు స్వాధీనం

తమ కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటుగా బ్రాండ్ యొక్క చిత్తశుద్ధిని చూపే నిర్ణయాత్మక చర్యగా పియాజియో ఇండియా నిర్మల్ నకిలీ పియాజియో విడిభాగాల ఉత్పత్తి పంపిణీకి వ్యతిరేకంగా భారీస్థాయిలో చట్టపరమైన దాడులు నిర్వహించింది. ఇటీవల నిర్మల్‌లో జరిగిన దాడిలో 70కిపైగా అనధికార విడిభాగాలు ఉపకరణాలు నకిలీ ప్యాకేజింగ్ మెటీరియల్‌లను స్వాధీనం చేసుకున్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి

## రేషన్ కార్డులు ఇవ్వాలని ధర్నా

**యాచారం జూలై 24, ప్రభాతవార్త :** యాచారం మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులు ఇవ్వాలని ధర్నా చేసి తహసీల్దార్‌కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య మాట్లాడుతూ....అసెంబ్లీ సమావేశాలలో రేషన్ కార్డులా గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని గత సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని గత ఎనిమిది నెలలగు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుల గురించి ఏమి చెప్పడం లేదని అన్ని పథకాలకు రేషన్ కారునడ ప్రామాణికమని చెబుతున్నారు. కానీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని వెంటనే రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, కుమ్మరి గూడెం పురుషోత్తం, గోగికర్ రమేష్, రాయకంటీ విజయ్ కుమార్, బుర యాదయ్య, శ్రీధర్ గౌడ్, శ్రీశైలం, కృష్ణ, పత్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పదిమంది గ్రామపంచాయతీ సెక్రటరీలు బదిలీ

**యాచారం జూలై24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని పేద గ్రామంలో పనిచేస్తున్న పదిమంది గ్రామపంచాయతీ సెక్రటరీ మంగళవారం బదిలీపై వెళ్లినట్లు ఎంపిడివో నరేందర్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన వారిలో తాడిపర్తి సెక్రటరీ శ్రీనివాస్ నాయక్, గున్‌గల్ సెక్రెటరీ రాజేష్, గడ్డమల్లయ్య గూడ సెక్రటరీ దీపిక, కుర్మిద్ద సెక్రెటరీ అనిల్ కుమార్ రెడ్డి, తక్కలపల్లి తండా సెక్రటరీ అశోక్, నానక్ నగర్ సెక్రటరీ నవ్యత, చింతపట్ల సెక్రటరీ సుభద్ర, మొండిగౌరెల్లి రాంబాబు, కేసి తండా సెక్రటరీ స్వప్న, అయ్యగారి గూడ లలితలు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. పదిమంది ఇతర మండలాల నుండి వచ్చి చేరినట్లు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవు



కీసరగుట్ట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజన్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎంపిటిసి బెలిదే రమేష్‌గుప్తా

**కీసర, జులై24, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవని కీసరగుట్ట ఆర్యవేశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు, కీసర మాజీ ఎంపిటిసి బెలిదే రమేష్ గుప్తా అన్నారు. బుదవారం కీసరగుట్ట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజన్‌రెడ్డికి బదిలీ కావడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన స్థానంలోకి తాతారావు బదిలీపై కీసరగుట్టకు రావడంతో ఆయనను ఘనంగా సన్మానించారు.

## బోనాల వివరాలు ప్రకటించిన ఉత్సవ కమిటీ



ఉత్సవాల నిర్వహణకు తీర్మాణం చేసుకున్న కమిటీ సభ్యులు

**కొందుర్గు, జూలై 24, (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో శ్రావణ మాసంలో నిర్వహించే బోఎనాల ఉత్సవాల వివరాలను ఉత్సహ కమిటీ సభ్యులు ప్రకటించారు. బుధవారం స్థానిక శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం అయ్యి చర్చించిన తర్వాత బోనాల వివరాలను ప్రకటించారు. ఆగస్టు 9వ తేదిన చింతల పోచమ్మ, 16న పోచమ్మ, 19న మాలకుంట మైసమ్మ, 20న ఎల్లమ్మ 23న ఈదమ్మ, 26 శేరిల మైసమ్మ దేవతలకు బోనాలు నిర్వహిస్తున్నట్లు తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ నిర్వహకులు కావలి యాదయ్య, రాజేష్‌పటేల్, ఇసారి సత్యనారాయణ, కందుకమల లక్ష్మయ్యగౌడ్, చేవేళ్ల కృష్ణయ్య, రాములుగౌడ్, కోమర బండ శ్రీశైలం, మాధవరెడ్డి, పేరుమళ్ల శేఖర్, మొద్దు యాదగిరి, సున్నాల శ్రీను, చిప్ప చంద్రశేఖర్, పి.శేఖర్, బోజిగారి శ్రీను, ఎస్. నర్సింలు, పి.రమేష్, ఇ.లింగం, తదితరులు పాల్గొన్నారు.

## మెదడువాపు నివారణ టీకాలను విజయవంతం చేద్దాం

**షాబాద్, జూలై 24, ప్రభాతవార్త :** నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మెదడువాపు నివారణ టీకాలను విజయవంతంగా నిర్వహిద్దామని డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం షాబాద్‌లో ఆమె మాట్లాడుతూ....ఈ టీకాలు 9నెలల వయస్సు నుండి 16 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు వేస్తామన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు వేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య శిక్షణ అధికారి లక్ష్మిదేవి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి



సీఎం రిలీఫ్ ఫ:డ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మేడ్చల్, జూలై 24. ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందినపుష్పలతకు రూ 18,500లు, లక్ష్మీకి 45 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల చెక్కులను ఎమ్మెల్యే బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గణేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుకుండా బస్సులు నడుపాలి



మాట్లాడుతున్న మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్

**మేడ్చల్, జూలై 24. ప్రభాతవార్త :** ప్రమాదాలు జరుగకుండా బస్సులను నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ అన్నారు. మేడ్చల్ బస్ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి సీఐ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా బస్సులను నడిపించాలని, ప్రమాదాలు జరుగకుండా డ్రైవింగ్ చేసి డిపోకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతల మయంగా ప్రధాన రోడ్డు

### విలువైన వాహనాలు పాడవుతున్న వైనం



**నవాబుపేట, జూలై 24. ప్రభాతవార్త :** మండల కేంద్రం సమీపంలో ప్రధాన రోడ్డు గుంతల మయమైయింది. దీంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగామారింది. గుంతలో విలువైన వాహనాలు పాడవుతున్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రమాదాలకు గురై గాయాలు పాలవుతున్నట్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ నుంచి నవాబుపేట మీదుగా శంకర్‌పల్లి వరకు ఉన్న ఈరోడ్డును పునర్నిర్మాణం చేస్తున్న నేపథ్యలో పనుల మండకోడిగా సాగుతున్నాయి. దీంతో ఎళ్ల తరబడి పనులు సాగాటంతో సహితం రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పనులు నత్తనడకన సాగటం వాహనచోదకులకు శాపంగా మారిందని వాపోతున్నారు. అధికారు నిర్లక్ష్యంతోను ఈ దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా స్పందించి పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలి సిఐ సీతారాం

**కందుకూరు, జులై 24, ప్రభాతవార్త:** కందుకూరు పోలీస్టేషన్‌కు కొత్తగా వచ్చిన సిఐ సీతారాం, ఎస్ఐ పరమేష్‌ను మండలనాయిబ్రాహ్మన సంఘం ప్రతినిదులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ సీతారాం మాట్డాడుతు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసుల కు సహకరించాలన్నారు. స్తానికంగా ప్రశాంతమైన వాతావరణం ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. సంఘవిద్రోహశక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవాంచనీయ సంఘటనలు జరిగితే తక్షనం పోలీసులకు సమాచారం ఇవ్వాలని బాదితులు ఎవ్వరైనా నేరుగా పోలీసులవద్దకు వచ్చిపోలీసుల సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం సురేష్, గడేల అనిల్, జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటర్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, గ్రామస్థులు.



బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్థులు, పార్టీ నేతలు తదితరులు

**కొందుర్గు, జూలై 24, (ప్రభాతవార్త) :** తన స్వంత ఖర్చులతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి ముట్పూర్ ఉన్నత పాఠాల ఆవరణలో బోర్ మోటార్‌ను ఏర్పాటు చేయించటంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముట్పూర్ ఉన్నత పాఠశాలలో గత వారం ఏర్పాటు చేసిన బదిలీలపై వెలుతున్న ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశానికి వచ్చిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి పాఠశాల విద్యార్థులు తమకు తాగునీరు ఇబ్బంది గూర్చి ఆయనకు వివరించారు అందుకు స్పందించిన ఆయన తన స్వంత ఖర్చులతో బోరు మోటార్ ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం నాడు బోరు వేయించారు. బోర్‌లో నీరు రావటంతో మంగళవారం నాడు మోటార్‌ను పంపించారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎదిర రామకృష్ణ, బోడంపాటి రవీందర్‌రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచి బయ్యని యాదయ్యగౌడ్, గూడెం బీంసేన్, శ్రీకాంత్‌గౌడ్, ఎరువుల నర్సింలు, నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో బోర్ మోటార్‌ను అమర్చినారు. ఈ సందర్భంగా స్వీట్లను పంచిపెట్టారు. ఇచ్చిన హామీని నేరవేర్చినందుకు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి ఉపాధ్యాయలు, విద్యార్థులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కలను నాటి వాటిని పరిరక్షిద్దాం

**షాబాద్, జూలై 24, ప్రభాతవార్త :** మొక్కలను నాటి వాటిని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో గ్రామస్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలన్నారు. మానవ మనుగడకు మొక్కలే కీలకమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రవీందర్‌గౌడ్, మల్లేష్, నర్సింలు, ఆశ్వక్‌అలీ, నర్సింలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



మొక్కలు నాటుతున్న భీంభరత్

